క్లుప్తంగా

భవిష్యత్ బీఆర్ఎస్‌దే..



జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): భవిష్యత్ మొత్తం బీఆర్ఎస్ పార్టీదేనని ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో హన్వాడ మండలానికి చెందిన బీజేపీ నాయకుడు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కృష్ణయ్యగౌడ్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నరేందర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటయ్య, చెన్నయ్య, హరిచందర్, ఖాజన్‌గౌడ్, మాజీ సర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడిగా అయ్యన్న



జడ్చర్ల టౌన్: బాదేపల్లి శాఖ గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా కె. అయ్యన్న నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ లక్ష్మి అయ్యన్నకు నియామక పత్రం అందజేశారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సూచనలతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శాఖ గ్రంథాలయ కమిటీ నియామకం ఉత్తర్వులు విడుదల చేశారని లైబ్రేరియన్ తెలియజేశారు. కమిటీ సభ్యులుగా ఉమ్మెంతల మహేశ్వర్, సలీం, సుంకసారి బుచ్చిలింగం, లక్ష్మణ్‌గౌడ్, రాఘవేందర్, దుర్గం రాము, చంద్రశేఖర్, బత్తుల లక్ష్మయ్యను నియమించారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ బాదేపల్లి గ్రంథాలయం ఆధునీకరణతో పాటు పోటీపరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు, డిజిటలైజేషన్‌కు కృషి చేస్తామన్నారు.

భవానమ్మ బోనాలు



నవాబుపేట: దసరా బోనాల ఉత్సవాల్లో భాగంగా కొల్లూర్‌లో గురువారం బోనాల కార్యక్రమం రెండో రోజు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వెలిసిన భవనామ్మ ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మూడు రోజుల బోనాల ఉత్సవాల్లో చివరి రోజు శుక్రవారం సత్రోనిపల్లి బంగారు మైసమ్మ బోనాలు, శకటోత్సవం జరగనున్నాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రఘు, రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ తులసీరాంనాయక్, చందర్‌నాయక్, ఖాజా, నర్సింహాచారి, కృష్ణగౌడ్, వాసుయాదవ్, రఘుగౌడ్, సేవ్యా, లింబ్యా, రామకృష్ణ, చందు, బాలకిష్టయ్య పాల్గొన్నారు.

నిశ్చయ ఫుడ్ పాకెట్ల పంపిణీ

మిడ్జిల్: మండలంలోని క్షయ (టీబీ) వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం సరఫరా చేసిన నిశ్చయ ఫుడ్ పాకెట్లను గురువారం పంపిణీ చేసినట్లు వైద్యాధికారి శివకాంత్ తెలిపారు. వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆయాబ్‌ఖాన్, దేవయ్య, సంపత్, శివకుమార్, లక్ష్మి, సుజాత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో దసరా ఉత్సవాల ఏర్పాట్లు



జడ్చర్ల టౌన్: స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సొంత డబ్బులు రూ.50 లక్షలు వెచ్చించి దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత తెలిపారు. పట్టణంలోని నల్లకుంట మినీ ట్యాంక్‌బండ్ వద్ద బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డితో కలిసి ఆమె పరిశీలించారు. ట్యాంక్‌బండ్ పరిసరాల్లో జేసీబీలతో చదును చేయిస్తున్నారు. హౌజింగ్ బోర్డు మొదలుకొని నిమ్మబావిగడ్డ, గంగాపురం రోడ్డులో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలు పట్టణానికి కొత్త శోభను తీసుకొచ్చాయన్నారు. బతుకమ్మల చివరి రోజున నిమజ్జన కార్యక్రమం కోసం మినీ ట్యాంక్‌బండ్ వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో నిర్వహించే సామూహిక బతుకమ్మ ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని, మహిళలు పెద్ద ఎత్తున రావాలని కోరారు. ఉత్సవంలో పాల్గొన్న వారికి బహుమతులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కుమ్మరి రాజు, ప్రశాంత్ రెడ్డి, ఎస్.రమేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు

సాక్షి, నెట్‌వర్క్: దేవీశరన్నవ రాత్రులను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఆలయాలు, మండపాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారికి గురువారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

❖ మహబూబ్‌నగర్ పట్టణంలోని బ్రాహ్మణవాడిలో గల వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు వైష్ణవిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. సాయంత్రం గరుడ వాహనంలో అమ్మవారి పల్లకీ సేవ నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారిని లలిత త్రిపుర సుందరీదేవిగా, రవీంద్రనగర్‌లోని పోచమ్మ ఆలయంలో శాకంబరీదేవిగా అలంకరించారు.

❖ జడ్చర్ల పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణదేవీగా అలంకరించారు. సకలదేవతల ఆలయంలో కాత్యాయని దేవిగా అలంకరించి పూజలు చేశారు. శ్రీగిరిక్షేత్రం అష్టలక్ష్మి ఆలయంలో చండీహోమం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.

❖ దేవరకద్రలోని ఈశ్వర వీరప్పయ్యస్వామి ఆలయంలో దుర్గామాతకు భక్తులు పూజలు నిర్వహించారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో లలితా దేవిగా, ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో అన్నపూర్ణదేవిగా అలంకరించి పూజలు చేశారు.

❖ కొకుంట్ల మండలంలోని తిర్మలాపురంలో అమ్మవారు కాత్యాయని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.



బ్రాహ్మణవాడి వాసవీకన్యకా పరమేశ్వరి ఆలయంలో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు



జడ్చర్లలో..



రవీంద్రనగర్‌లో..



తిర్మలాపురంలో..



దేవరకద్రలో..

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): శిశుగృహ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ విజయేందిర అన్నారు. గురువారం స్థానిక శిశు గృహాను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, చిన్నారుల హెల్త్ ప్రొఫైల్ పరిశీలించారు. వయస్సు వారీగా పిల్లలను వేరు చేసి వారి గ్రోత్‌పై మానిటరింగ్ చేయాలని సిబ్బందికి సూచించారు. బరువు తక్కువ ఉన్న చిన్నారులకు స్పెషల్ డైట్ ఇవ్వాలన్నారు. చిన్నారులకు తల్లి లాంటి ప్రేమ అదించాలని, పిల్లల బట్టల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. శిశు గృహ చిన్నారులకు అవసరమైన సౌకర్యాల కోసం నిధులు సమకూరుస్తామని చెప్పారు. అనంతరం స్టేట్ హోంప్రాంగణంలో నిర్మిస్తున్న చిల్డ్రన్ హోం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రాంగణంలో శిథిలావస్థకు చేరిన అర్బన్‌రూరల్ సీడీపీఓ ఆఫీసుల గురించి ఆరాతీశారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జరినాబేగం, సీడీపీఓ శైలశ్రీ, డీసీపీఓ నర్మద, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాములు ఉన్నారు.



శిశు గృహ అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ విజయేందిర

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

చిన్నచింతకుంట: గ్రంథాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం చిన్నచింతకుంట మండలంలోని దమగ్నాపురంలో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన ఆయన గ్రంథాలయ జిల్లా చైర్మన్ నర్సింహారెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారరు. గ్రంథాలయాలు జ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల ఉన్నతికి, సమాజ అభివృద్ధికి, సాంస్కృతిక వికాసానికి దోహదపడుతాయని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.



గంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

వారధులుగా ఫార్మసిస్టులు



ఫార్మసిస్టులను సన్మానిస్తున్న డీఎంహెచ్‌ఓ పద్మజ



వరల్డ్ ఫార్మసీ డే లో పాల్గొన్న వీసీ శ్రీనివాస్

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: వైద్యరంగంలో డాక్టర్లు, పేషెంట్లకు వారధులుగా ఫార్మసిస్టులు వ్యవహరిస్తున్నారని వీసీ శ్రీనివాస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని పీయూ ఫార్మసీ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవలి ప్రబలిన పలు రోగాలకు వ్యాక్సిన్లు కనుగొనడంలో ఫార్మసిస్టులు కీలకంగా వ్యవహరించారని కొనియాడారు. నేడు ఫార్మా రంగం ఎంతో విస్తరించిందని, దానిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ రమేష్‌బాబు మాట్లాడుతూ.. తెలంగాణ ఫార్మహబ్‌గా మారుతుందన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు రామ్మోహన్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రవికాంత్, ప్రభాకర్‌రెడ్డి, అశోక్‌కుమార్, చిన్నాదేవి, తరుణ్, సోమేష్ పాల్గొన్నారు.

పీయూలో ఎన్‌సీసీ ప్రారంభించాలి

పీయూలో వెంటనే ఎన్‌సీసీని ప్రారంభించాలని కోరుతూ ఏబీవీపీ నాయకులు వీసీ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణకుమార్, రవితేజ, సంగీత, నందిని, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాసిస్టులకు సన్మానం

పాలమూరు: ప్రపంచ ఫార్మాసిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం పాత డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో హెచ్‌సీలు, 104, ఆర్‌బీఎస్‌కేలో పనిచేసే ఫార్మాసిస్టులను డీఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మజ సన్మానించారు.

సర్వే చేయడం కుదరదు



భూమి సర్వే చేయడానికి వచ్చిన అధికారులు

గండీడ్: భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన సాలార్‌నగర్ గ్రామంలో సర్వేకు అడ్డంకులు ఎదురయ్యాయి. గ్రామంలో ఇప్పుడే సర్వే చేయొద్దంటూ గ్రామస్తులు పట్టుబట్టడంతో అధికారులు వెనుదిరిగారు. వివరాల్లోకి వెళితే.. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో ఎంపికైన ఐదు గ్రామాల్లో మండలంలోని సాలార్‌నగర్ గ్రామం ఒకటి. గ్రామ శివారు ఎంత వరకు ఉందని సర్వే చేయడంతో పాటు సర్వేనంబర్ల వారీగా హద్దులు నిర్ణయించాలన్నది ఉద్దేశం. ముందుగా గ్రామాన్ని, తర్వాత పంటపొలాలు సర్వే చేశారు. అయితే ఇందులో సర్వే నంబర్ల వారీగా ఖచ్చితత్వం రాలేదు. రైతులు చూయించిన మేరకే హద్దులు చూపారు తప్పా.. సర్వేనంబరులో భూమి ఎంత ఉంది అందులో ఎంతమంది రైతులు ఉన్నారు ఎవరెవరికి ఎంతెంత భూమి ఉందనేది తెల్చలేకపోయారు. దీంతో మరోమారు సర్వే చేయాలని నిర్ణయించారు. గురువారం ఏడీ కిషన్‌రావు నేతృత్వంలో అధికారులు మరోమారు గ్రామస్తులతో మాట్లాడి సర్వే చేయాలని సిద్ధమయ్యారు. అయితే గ్రామస్తులు ప్రస్తుతం అన్ని పొలాల్లో పంటలు ఉన్నాయని సర్వేకు వీలు కాదని చెప్పారు. పంట కోతలు అయ్యాక సర్వే చేయాలని గ్రామస్తులు కోరారు. గ్రామస్తులు విషయాన్ని లిఖిత పూర్వకంగా అధికారులకు వినతిపత్రం అందించారు.

నేడు అడిషనల్ కలెక్టర్, ఆర్డీఓ రాక

సాలార్‌నగర్ గ్రామానికి శుక్రవారం అడిషన్ కలెక్టర్ మోహన్‌నాయక్, ఆర్డీఓ నవీన్ రానున్నారు. సర్వే బృందాన్ని గ్రామస్తులు అడ్డుకోవడంతో మరోమారు గ్రామస్తులతో మాట్లాడి సర్వే పూర్తి చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో భూభారతి కింద పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన అన్ని గ్రామాల్లో సర్వే పూర్తయ్యింది. ఇక్కడ ఎందుకు సాధ్యం కాదని అధికారులు అంటున్నారు. ఉదయం 9.30 గంటలకు గ్రామస్తులంతా అందుబాటులో ఉండాలని గండీడ్ తహసీల్దార్ మల్లికార్జున్‌రావు కోరారు.

హోంగార్డుల సేవలు కీలకం



మహబూబ్‌నగర్ క్రైం: పోలీస్ శాఖలో హోంగార్డు విభాగం చాలా కీలకంగా పని చేస్తోందని, ప్రధానంగా అన్ని రకాల బందోబస్తు సేవల్లో పాలుపంచుకుంటున్నారని ఎస్పీ డి.జానకి అన్నారు. ఎస్పీ కార్యాలయంలో గురువారం హోంగార్డులకు ఎస్పీ రెయిన్ కోర్టులు పంపిణీ చేశారు. హోంగార్డుల సంక్షేమం కోసం పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, కావాల్సిన సదుపాయాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

దసరా సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డి.జానకి సూచించారు. ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని, మొబైల్ ఫోన్ వాడుతున్న క్రమంలో వారిని గమనించాలన్నారు.

ఐక్యత కోసం దీన్‌దయాళ్ చేసిన సేవ గొప్పది

సాక్షి, నెట్‌వర్క్: దేశ ఐక్యత కోసం దీన్‌దయాళ్ చేసిన కృషి మరువలేనిదని, యువత ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని వక్తలు సూచించారు. గురువారం పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆయన చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు.

❖ జడ్చర్ల మండలంలోని మాచారంలో బీజేపీ నాయకులు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

❖ హన్వాడ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు దీన్‌దయాళ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కొబ్బరి మొక్క నాటారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లింగం, జిల్లా కోశాధికారి వెంకటయ్య, మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

❖ మహమ్మదాబాద్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మూస నర్సింలు ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణ, పవన్‌కుమార్, బసప్ప, నారాయణరెడ్డి, ప్రశాంత్, చందు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

❖ నవాబుపేటలోని బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు శ్రీనివాస్, గణేష్, రఘు, నరేష్, రాఘవేందర్‌చారీ, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నవాబుపేటలో దీన్‌దయాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపి నాయకులు

ఎంపీ అరుణకు ఆహ్వానం



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూలో వచ్చే నెల 16న నిర్వహించే స్నాతకోత్సవానికి రావాలని కోరుతూ ఎంపీ డీకే అరుణకు పీయూ వీసీ శ్రీనివాస్, రిజిస్ట్రార్ రమేష్ ఆహ్వానపత్రిక అందజేశారు. ఈమేరకు స్నాతకోత్సవానికి సంబంధించిన వివరాలను అధికారులు ఎంపీకి వివరించారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ అజెండా

గండీడ్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సుకు కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గండీడ్ మండలంలోని కప్లాపూర్‌లో వాటర్‌షెడ్ కింద మంజూరయిన రైతులకు టార్పాలిన్లు, స్ప్రేయర్లు రాయితీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగులయ్య, లక్ష్మారెడ్డి, కయ్యు అనంతయ్య, రాములుగౌడ్, సత్యయ్య, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక చేయూత

ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన నిరుపేద విద్యార్థిని కామారం నవనీతకు మండల కాంగ్రెస్ నాయకులు రూ.31 వేల ఆర్థికసాయం చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ స్కూల్‌లో విద్యార్థికి రూ.31 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ హన్వాడ మండలం టంక గ్రామానికి చెందిన కామారం నవనీత నీట్‌లో ఉత్తమ ర్యాంక్ తెచ్చుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అడ్మిషన్ సాధించిందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి తమ వంతుగా ఆర్థికసాయం అందించామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎంఈఓ జనార్దన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆశన్న, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య, చెన్నయ్య, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.



నవనీతకు చెక్కు అందజేస్తున్న నాయకులు

పిల్లలమర్రి వద్ద 'స్వచ్ఛతాహీ సేవా'

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక పిల్లలమర్రి ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థ పదార్థాలు తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌జీ, హెల్త్ అసిస్టెంట్ వజ్రకుమార్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ చరణ్, ఎస్‌బీఎం కన్సల్టెంట్ సుమీత్‌రాజ్ పాల్గొన్నారు.

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు ఘన నివాళి

జడ్చర్ల టౌన్: ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి, మిమిక్రీ వేణుమాధవ్ జయంతిని పురస్కరించుకుని సంస్కారభారతి ఆధ్వర్యంలో గురువారం వారి చిత్రపటాలు ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళారంగంలో వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంస్కారభారతి జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రాధాకృష్ణ, సభ్యులు శ్రీనివాసులు, మల్లేష్, శ్రావణ్, నర్సింహులు, చెన్నయ్య పాల్గొన్నారు.



అంతర్గత కమిటీ వేయాలి

జడ్చర్ల టౌన్: పది మంది అంతకు మించి మహిళా ఉద్యోగులున్న ప్రతి పని ప్రదేశంలో ఒక అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఇందిర సూచించారు. గురువారం మండలంలోని పోలేపల్లిలో హెటిరో కంపెనీలో మహిళలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఓఎస్‌హెచ్ చట్టం గురించి అవగాహన కల్పించారు. మహిళలు పనిచేసే ప్రదేశంలో లైంగిక వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అవసరం అయితే జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించి న్యాయ సలహాలు, సూచనలు తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి జరీనాబేగం, న్యాయవాది అరుణ, హెటిరో కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

మినీ హ్యాండ్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

జడ్చర్ల: మినీ హ్యాండ్‌బాల్ జాతీయస్థాయి పోటీలకు ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా హ్యాండ్‌బాల్ కమిటీ ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్ తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన మినీ హ్యాండ్‌బాల్ పోటీల్లో బాలికల విభాగంలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన దివ్యశ్రీ తేజ, బాలుర విభాగానికి సంబంధించి నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన రబూని ఎంపికయ్యారని పేర్కొన్నారు. వీరు ఈ నెల 26 నుంచి నిజాం కాలేజీ గ్రౌండ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



మిడ్జిల్: మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మహిళలతో పాటు చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ బతుకమ్మ మైదానానికి తరలివచ్చి వేడుకల్లో పాల్గొంటున్నారు. వారం రోజుల పాటు కొనసాగే బతుకమ్మ వేడుకల కోసం మైదానంలో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): జర్నలిస్టుల సంక్షేమానికి తమ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు ఐజేయూలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐజేయూ జర్నలిస్టుల ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎంతో మంది జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలిచినట్లు తెలిపారు. నెల రోజుల్లో కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో జర్నలిస్టులకు వైద్యం అందించే విధంగా జర్నలిస్టు హెల్త్ స్కీంను తీసుకొస్తామన్నారు.

టీజీబీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఏర్పాడి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు (టీజీబీ) ప్రాంతీయ కార్యాలయంలో 20 మంది సిబ్బంది రక్తదానంతో పాటు పిల్లలమర్రి ఆవరణలో శ్రమదానం చేశారు. అనంతరం రీజినల్ మేనేజర్ షీలా మాట్లాడుతూ తమ ఖాతాదారులు, రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. డిపాజిట్లపై ఇతర బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ చెల్లిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ కిశోర్, సీనియర్ మేనేజర్ రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న టీజీబీ ఉద్యోగులు

అంగన్‌వాడీల అరెస్టు


దేవరకద్ర: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు వెళ్తున్న 40 మంది అంగన్‌వాడీలను గురువారం తెల్లవారుజామున పోలీసులు అడ్డుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. అనంతరం వారికి ఎస్ఐ నాగన్న కౌన్సిలింగ్ ఇచ్చి విడుదల చేశారు.

సేవా కార్యక్రమాలు కొనసాగించాలి



దేవరకద్ర: మాజీ ఎంపీటీసీ, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఉస్కిల్ల వెంకట్రాములును ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ శాలువా కప్పి అభినందించారు. సమాజ సేవలో ముందుంటున్న ఉస్కిల్ల మరిన్ని సేవ కార్యక్రమాలతో పేదలకు అండగా నిలవాలని సూచించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో విజేతగా నిలవాలి



మహబూబ్‌నగర్ క్రీడలు: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా జట్లు మెరుగైన ప్రతిభ కనబరిచి విజేతగా నిలవాలని జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్ సూచించారు. నిజామాబాద్ జిల్లా ముక్తాల్‌లో గురువారం నుంచి ప్రారంభమైన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంట్‌కు జిల్లా బాల, బాలికల జట్లు వెళ్లాయి. ఈ సందర్భంగా కురుమూర్తి మాట్లాడుతూ సమష్టిగా ఆడితే విజయం సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు ఉమామహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బాలుర జట్టు

గౌతం, మణికంఠ, ధోని, ప్రభాస్, సతీష్, రామ్, క్రిష్ణ, ఇర్ఫాన్, ముకేష్, నరహరి, హర్షవర్ధన్, సురేష్, ప్రణీత్, బి.అశోక్

బాలికల జట్టు

పార్వతి, నందిని, కె.మౌనిక, జె.మౌనిక, ఇందు, ప్రసన్న, హరిత నాయుడు, పింకీ, చైత్ర, అనిత, హేమావతి, వెన్నెల, రాణి, అన్నపూర్ణ